




www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice  వార్తపత్రిక


మంగళవారం
07-07-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 178

MEDAK, SANGAREDDY, SIDDIPET  పేజీలు : 5










# నర్సాపూర్‌పై బీఆర్ఎస్ బడా నేత నజర్!?

## గెలుపే లక్ష్యంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం

- కాంగ్రెస్ అంతర్గత పోరు కలిసి వస్తుందని అంచనా
- టికెట్ కోసం గులాబీ అధిష్ఠానానికి అప్లికేషన్
- నియోజకవర్గంలో ఇప్పటికే పలుమార్లు రహస్య సర్వేలు
- ఫలితాల్లో పాజిటివ్ రిజల్ట్ రావడంతో జోష్
- ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలతో బడా నేత మంతనాలు
- హస్తం పార్టీలోకి వెళ్లిన లీడర్లకు 'ఘర్ వాపసి' పేరుతో భారీ ఆఫర్లు
- ఎంతైనా ఖర్చు పెట్టేందుకు రెడీ అంటున్న లీడర్
- ఈజీగా గెలవవచ్చనే లెక్కలతో నర్సాపూర్ ఎంపిక

3

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన పరిణామం తెరపైకి వచ్చింది. మెదక్ జిల్లాలోని కీలకమైన నర్సాపూర్ నియోజకవర్గంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక బడా నేత నజర్ పెట్టారు. రాబోయే ఎన్నికల్లో నర్సాపూర్ స్థానం నుంచి గులాబీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ఆయన తెరవెనుక చక్రం తిప్పుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే బీఆర్ఎస్ అధిష్ఠానం దగ్గర నర్సాపూర్ టికెట్ కోసం అప్లికేషన్ పెట్టగా, దానికి పార్టీ లీడర్‌షిప్ నుండి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు తెలుస్తోంది. అధిష్ఠానం నుండి సానుకూల సంకేతాలు రావడంతో సదరు బడా నేత నర్సాపూర్ వేదికగా తన పొలిటికల్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసుకుంటున్నారు.



2

# 'సర్' కార్యక్రమానికి సహకరించండి

- పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనేలక్ష్యం
- జిల్లాలో 94 శాతం ఫారాల పంపిణీ పూర్తి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా ఉండండి

- దర్యాప్తులో నాణ్యత ముఖ్యం
- ప్రతి ఫైల్ సీసీటీఎన్ఎస్‌లో అప్‌డేట్ చేయాలి
- ఎస్పీ పరితోష్ పంకజ్
- సదాశివపేట పీఎస్‌లో ఆకస్మిక తనిఖీలు

2

- పోలీసులు చూస్తారు.. అధికారులు దాటేస్తారు!
- మట్టి మాఫియా దోచేస్తుంది!
- నల్ల మట్టికి అడ్డుకట్ట ఏది? గాల్లోకి నిబంధనలు
- రాత్రి పగలు తేడా లేదు నల్ల మట్టి దందా ఆగదు!
- నిమ్మకు నీరెత్తిన అధికారులు
- గ్రామస్తులు 'నెత్తి నోరు బాదుకుంటున్న
- నల్ల మట్టి రవాణా ఆగేదేలే!

జిన్నారం జులై 6 సిరి న్యూస్: పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలు చెరువుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రింబగళ్ అక్రమంగా నల్ల మట్టిని తరలిస్తున్నారు. అర్ధరాత్రి గడ్డపోతారం పురపాలక పరిధిలోని వావిలాల గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు.





# నల్ల మట్టి నల్ల దందా.. అధికారుల తెల్ల చొక్కాల అండ?

4